# నేనూ - కేజీ క్లాసు సీటూ

మల్లిక్

"బుచ్చిబాబు గారూ... మిమ్మల్ని" ఆఫీసరు గారు పిలుస్తున్నారు.. అన్నాడు ప్యూను రంగయ్య నా ముందుకు వచ్చి టేబుల్ మీదికి వంగుతూ.

నేను ఓ సారి మా పెద్దల్ని తలుచుకుని ఆఫీసరు గదిలోకి అడుగు పెట్టాను.

"రావోయ్ బుచ్చిబాబూ.. రా...." అన్నాడు ఆఫీసరు.

అతనలా పిలవగానే వెంటనే దగ్గరికి వెళ్ళక పోతే బాపుండదని గుమ్మంలోంచి రెండు గంతులు గంతేసి అతని ముందు నిలబడ్డాను.

"ఇదివరకు రామాంజనేయ యుద్ధం నాటకంలో నువ్వేగాని ఆంజనేయుడి వేషం వేసేవాడి వేమిటోయ్.. ఆ....?"

"....మరేనండీ....అంటే కాదండీ... నేను ఆంజనేయుడినే నండీ... అబ్బే.... అవలా కారండీ... హిహిహి ...."

ఆఫీసరు అలా జోకేసేసరికి నాలోనేదో చెప్పలేని గాబరా పుట్టి నేనేం అంటున్నానో నాకే తెలీటం లేదు.

"సర్లె— అనవసరంగా శ్రమపడకు గానీ.... ఇలా వచ్చి కూర్చో..."

అమ్మో!!.... ఈ కుర్చీలో నన్ను కూర్చోమంటున్నాడు. ఇది కలా నిజమా?

నా బుర్ర గిర్రున తిరిగింది. దబ్బున నేల మీద పడ్డాను. ఆ పడటం పడటం శరీరం అంతా అదిరి పోయి మెదడు కదిలిపోయి మత్తువదిలి పోయింది.

"నీ వాలకం చూస్తుంటే ఆఫీసుకు తాగి వచ్చినట్టున్నావ్.... అవునా?...."

అతను అరచిన అరుపుకి సీలింగ్ ఫాన్ కొద్ది క్షణాలు ఆగిపోయి మళ్ళీ తిరగడం మొదలు పెట్టింది.

నేను రివ్వున లేచి నిలబడ్డాను.

"అబ్బె.... కొత్త కళ్ళు తిరిగాయ్.... అంతేనండి" అన్నాను వినయంగా.

"నువ్వు కూర్చో"

నేను కూర్చున్నాను.

"నిన్ను ముఖ్యంగా పిలిపించిన కారణం ఏమిటంటే ఈ జూన్ ఒకటవ తేదీ మా వాడి పుట్టిన రోజు...."

[illegible] పీసుగా.... అదా సంగతి! ఈ ఆఫీసర్లు అందరికీ ఇదే తెగులు. పుట్టినరోజులకి, సత్యనారాయణ వ్రతాలకి స్టాఫ్ అందర్నీ పిలవడం, వాళ్ళ దగ్గర్నుంచి కానుకలు కొట్టెయ్యడం - ఎవడికి తెలీవు ఈ బోడి కిటుకులు?....

"ఏమంటున్నావ్?...."


"ఆ.. ఆ...కిటుకులు...." అన్నాను ఆలోచిస్తూ..

అర్రెర్రె... అనుకుని నాలుక కొరుక్కున్నాను. కొత్త గట్టిగా కొరుక్కున్నానేమో నాలుక మంట పుట్టింది. నాలుక చాపి చూసుకున్నా రక్తంగానీ వస్తోందేమోనని.

"ఏమంటున్నావ్?" ఈసారి గట్టిగా అరిచాడు ఆఫీసరు.

"ఆ.. ఆ.... మీ వాడి పుట్టిన రోజు- తప్పకుండా వస్తాం సార్...."

"నువ్వేం రావక్కరలేదుగానీ - చెప్పేది శ్రద్ధగా విను.... ఈ జూన్ ఒకటవ తేదీకి మావాడికి మూడు నిండి నాలుగు వస్తుంది"




"ఆహాహా .... నాలుగేళ్ళ...... చాల మంచి వయసండీ అది."

"చెప్పేది విను. మీరుండేది జయానగర్ కాలనీ కదూ?"

"అవునండీ"

"మేముండేది జయానగర్ కి దగ్గర్లోని గిల్లేపల్లిలో...."

"అయితే మీరు మాకు చాల దగ్గర మనుషుల... మాట .... చాల సంతోష మండీ.... ...వం తో షాన్ని నటిస్తూ అన్నాను.

"చెప్పేది విను...."

నాలుక కరుచుకుందామనుకుని ఇందాక నాలుక తెగి మంటపుట్టడం గుర్తొచ్చి ఆ ప్రయత్నం మానుకున్నాను.

"జయానగర్ కాలనీలోని సెయింట్ సన్ని స్కూల్లో మావాడికి లోయర్ కె.జి. క్లాసులో సీటు కావాలి...."

నాకు తెగ నవ్వొచ్చింది. పొట్ట పట్టుక్కుని మరీ నవ్వాను.

"మీరు భలే జోక్ చేస్తారు సార్... యమ్.బి.బి.యస్. సీటు కావాలి అన్నట్టు అడిగారు.... జూన్ పదో తేదీ నుంచీ సెయింట్ సన్ని స్కూల్లో ఎడ్మిషన్లు మొదలవుతాయి.... అప్పుడు మీ అబ్బాయిని నాతో పంపండి. లోయర్ కె. జి. క్లాసులో వాడిని.... సారీ.... ఆయన్ని.... సారీ .... అతన్ని.... కాదు కాదు.... అబ్బాయిగార్ని చేరుస్తాను...."

"వాళ్ళు అప్పటికప్పుడు సీటు ఇవ్వరట. ముందే ప్రయత్నం చెయ్యాలి.... మా వాడికి ఆ స్కూల్లో సీటు సంపాదించే బాధ్యత నీది. తెల్సిందా?"....

నేను తెలిసిందన్నట్టు తల ఊపాను.

ఇంక నువ్వెళ్ళొచ్చు...."

అతని గదిలోంచి బయటపడి సీట్లో

కాలండి నేను మరుగ్గా ఆలోచించాను.

ఇప్పుడు నేను ప్రమోషను లిస్టులో ఉన్నాను..... ఆఫీసరుకి సహాయం చేస్తే నా మీద మంచి అభిప్రాయం ఏర్పడు తుంది..... నాకు ప్రమోషను ఖాయం....

"యాహూ........."

సెక్షన్‌లోని అన్ని తలలు నావైపు తిరిగాయి.

నేను నాలిక కొరుక్కున్నాను.

"అబ్బా...."

నాలిక నుంచి రక్తం కారుతుందేమోనని చూసుకున్నాను.

మర్నాడు ఉదయం కొత్త త్వరగా లేచి స్నానం చేసి కాఫీ కూడా ని తాగేసి సెయింట్ థన్స్ స్కూలుకి వెళ్లను.

అప్పటికి స్కూలు పిల్లలందరూ వచ్చే శారు. ప్రార్థన మొదలయింది.

"వాళ్ల దేవుడి" ప్రార్థన పిల్లలందరి చేతా చేయించాలి. సహజం కదా.... ఏకం దేవుడికి నాతు వల్లించి చేయుట మానవుని ప్రథమ కర్తవ్యం.

పల్లెటిల్లి లేని సకులల కిలా అమ్మకు కాన్ వల్లించి లేని దేవుడు గాడా అలానే పూజలకు నోచుకోడు.

ప్రార్థన తరువాత సెయింట్ థన్స్ స్కూల్ ప్రిన్సిపాల్ అయిన ఫిలిప్స్ తన గదిలోకి వెళ్లాడు.

అతని వెనుకే నేను లోపలికి వెళ్లాను.

కుర్చీలో కూర్చున్న ప్రిన్సిపాల్‌కి ఎదురుగా నేను కనబడగానే కళ్లు పెద్దవి చేసి చూశాడు.

"మీరెలా వచ్చారు?...."

"నడిచే వచ్చానండీ.... మా యిల్లు ఇక్కడికి దగ్గరే" అన్నాను.

"నేనడిగింది అదికాదు...." ఉరిమాడు ఫిలిప్స్.

టేబులు మీద బెల్లుని దబదబ కొట్టాడు.

ప్యూను పరుగెత్తుకు వచ్చాడు.


"ఈయన్ని లోపలికి ఎవరు రానిచ్చారు?"

"సార్.... మీరు లోపలికి రాకూడదండీ...." అన్నాడు ప్యూను

నేను ఈస్కూల్లో అడ్మిషన్ కోసం వచ్చాను సార్...."

"ఇది వయోజన విద్యా కేంద్రం కాదు...." ఆయన పళ్లుబిగబట్టి అన్నాడు.

"హబ్బ.... హబ్బ.... మీరు భలేగా




జోక్ చేస్తారు సార్.... సీటు కావాల్సింది నాకు కాదు.... ఓ అబ్బాయికి.... అయినా మీకున్న సెన్సాఫ్ హ్యూమరుకి...." కాకా పతదామని అనుకుంటుండగా మధ్యలోనే అరిచాడు ఫిలిప్స్.

"ఇంటర్వ్యూ టైం ఇది కాదు.... మధ్యాహ్నం రెండున్నర నుండి అయిదున్నర మధ్యలోనే.... అప్పుడు రండి...."

"నేను ఉద్యోగస్తుడిని.... ఆ టైంలో ఎలా రాగలనండీ...." ప్రాధేయపడుతూ అన్నాను.

"మీ అబ్బాయిని వేరే స్కూల్లో చేర్పించుకోండి...." అలా అనేసి తన ముందున్న కాగితాల్లో తల దూర్చేశాడు ఫిలిప్స్

నేను మనసులోనే అతన్ని కసిదీరా దీవించి బయటికి వచ్చేశాను.

ఆఫీసులో ఆఫీసరుకి జరిగిన విషయం చెప్పాను.

"దానికి ఆలోచన దేనికి.... రేపు సెలవు పెట్టి వెళ్లు...." అన్నాడు తన సెలవేదో నాకు ఇస్తున్నట్టు.

మర్నాడు ఆఫీసుకి శలవు పెట్టి మధ్యాహ్నందాకా గదిలో బచ్చలికూర భ్రమరాంబ వ్రాసిన "ప్రేమికుల విలయంలో జీవన వలయం" అనే నవల చదివి మాత్రేసుకుని డబుల్ స్ట్రాంగ్ కాఫీ త్రాగేసి సెయింట్ థన్స్ స్కూలుకిబయలుదేరాను.

సమయం రెండున్నర గంటలు....

ప్రిన్సిపాల్ ఫిలిప్స్ గదిలోనికి అడుగు పెట్టాను.

"కూర్చోండి...." అన్నాడు ఫిలిప్స్.

"లోయర్ కె.జి. లో సీటు కావాలి!" అన్నాను అతని ఎదురుగా కూర్చుంటూ.

"వెడ్డింగ్ కార్డేది?.." అన్నాడు కళ్లు ఎగరేస్తూ.

"వెడ్డింగ్ కార్డా!...."

"మీ పిల్లలకి సీటు కావాలంటే మీరు మీ వెడ్డింగ్ కార్డు ఇక్కడ రిజిష్టర్ చేయించాలి.... తరువాత మీకు పిల్లలు పుడ్తే ఆ కార్డుమీద మీకు సీటు ఇస్తాం.... అదీకూడ సీనియారిటీ ప్రకారమే...."

కిరసనాయిలుకీ- చక్కెరకి కాకుండా పిల్లల స్కూలు సీట్లకూడా కార్డులు వచ్చేశాయా?!!....

"సీటు మా అబ్బాయికి కాదండీ.... మా ఆఫీసరుగారి అబ్బాయికి.... ఈ ఎండాకాలం శెలవుల తరువాత జూన్‌లో స్కూలు తెరుస్తారు కదండీ. అప్పుడు ఇక్కడ లోయర్ కె.జి. లో చేర్పాలని అనుకుంటున్నారు."

"అమ్మో వాళ్లిష్టమేనా.... చేర్పాలని అనుకుంటే మేము చేర్చుకోవద్దూ? .... ఇంతకీ వాళ్ల వారి పెళ్లి శుభలేఖ ఇక్కడ రిజిష్టరు చేయించారా లేదా?...."

"లేదండీ...."

"మరి సీటుఎలా వస్తుందనుకున్నారు?" పళ్లు బిగబట్టి అన్నాడు.

"మీకు డొనేషన్ ఇవ్వడానికి వాళ్ళు సిద్ధంగా ఉన్నారండీ...."

బ్రహ్మాండమైన అస్త్రం ప్రయోగించానని అనుకుని మురిసిపోయాను.

"వాహ్ట్!.... డొనేషన్!!!.... డబ్బు పేరు చెప్పగానే సీటు ఇస్తామని అనుకున్నారా?.... అసలు ఈ స్కూలంటే ఏమిటనుకున్నారు?.... సెయింట్ థన్స్ స్కూలు! ఇక్కడి ప్రొసీజరు తెలుసా? పెళ్లయిన వెంటనే ఆ పెళ్లి కార్డు రిజిష్టరు చేయించాలి. మేము వారికి రిజిస్ట్రేషను నెంబరు ఇస్తాం. వారికి పిల్లవాడు పుట్టగానే మాకు తెలియజెయ్యాలి. తరువాత మూడేళ్లకు ఆ పిల్లవాడిని ఇక్కడికి తీసుకురావాలి. ఆ పిల్లవాడు వారి పిల్లవాడేనని గెజిటెడ్ఆఫీసరు ఎవరైనా సర్టిఫైచేయాలి. అంతే కాదు.... పిల్లవాడి తల్లిదండ్రులు ఇద్దరూ పోస్టు గ్రాడ్యుయేట్లు అయి ఉండాలి...."

"వాళ్ల చదువు గురించి ఎందుకండీ?" అమాయకంగా ప్రశ్నించాడు నేను.

"మరి మేము పిల్లవాడికిచ్చే హోంవర్కు ఎవరు చేస్తారు?" మళ్లీ పళ్లు బిగబట్టాడు ఫిలిప్స్.

"అర్థం అయ్యింది.... వుంది."

"తరువాత అయిదుగురు సభ్యులకల ఇంటర్వ్యూ బోర్డు పిల్లవాడిని ఇంటర్వ్యూ చేస్తుంది. ఇంటర్వ్యూలో సెలెక్ట్ అయిన పిల్లవాడి తల్లిదండ్రులు రెండువేల రూపాయలు బిల్డింగ్ ఫండ్ కడ్తే అప్పుడు పిల్లవాడికి లోయర్ కె.జి.లో సీటు ఇస్తాం."

"మరి మా ఆఫీసరుగారి అబ్బాయికి సీటు రావడం కష్టమేనా?.... వేరే మార్గం లేదా?...." సాధ్యమైనంత జాలిగొలిపే విధంగా వాటక నక్కిలో అన్నాను.

"లేదు...."

పళ్ళు బిగబట్టాడు ఫిలిప్స్.

సందేహం లేదు.... పళ్ళు బిగబట్టడం ఖచ్చితంగా అతని హాబీనే.

నీరసంగా స్కూల్లోంచి బయట పడ్డాను. మర్నాడు ఆఫీసరుకి విషయమంతా చెప్పాను.

"అదంతా నాకనవసరం... మావాడికి స్కూల్లో సీటిప్పించే బాధ్యత నీది.... హెడ్ ఆఫీసు నుంచి ఈవేళ లెటరొచ్చింది– నీకు ప్రమోషను ఇవ్వొచ్చా లేదా అని.... నా కామెంట్సు వ్రాయమన్నారు. తరువాత నీ ఇష్టం...."

నా ప్రమోషను కె.జి. క్లాసు సీటుకి ముడిపడటంతో విలవిలలాడిపోయాను.

సాయంత్రం గదికి వెళ్ళి కాస్త చన్నీళ్ళతో మొహం కడుక్కుని కాఫీ పెట్టుకుని తాగి ఆలోచించడం మొదలెట్టాను.

నాకు ప్రమోషను రావాలంటే ఆఫీసరు కొడుక్కి కె.జి. క్లాసులో సెయింట్ థన్స్ స్కూల్లో సీటు రావాలి.. కానీ అది అంత సులభమైన విషయంలా లేదు... ఎలా.... ఎలా.... ఎలా?

జుట్టు పీక్కున్నాను.

నా ఆలోచనతో గంట సేపుగా గడిచిపోయింది.

ఇంతలో తలుపు మీద శబ్దం....

"దబ.... దబ.... దబ...."

చెక్కలూడేలా తలుపు మీద కొడ్తున్నారంటే అది తప్పకుండా చంద్రరావే....

ఒక్క అంగలో తలుపు దగ్గరికి వెళ్ళి గడి తీశాను.

"ఏమిటివోయ్ ... మొహం వేలాడేశావ్?" అన్నాడు గదిలోకి వస్తూనే చంద్రరావ్.

అదే చంద్రరావులో గొప్ప గుణం....

మొహం చూడగానే ఇట్టే పసిగట్టేస్తాడు.

"సమయానికి వచ్చావురా.... నేనే నీ దగ్గరికి వద్దామని అనుకుంటున్నా..."

చంద్రరావు ఓసారి గదినంతా పరిశీలనగా చూశాడు.

"సెలూన్‌కి వెళ్ళడం మానేసి మంగలాడిని గదికే పిలిపించుకుని క్షవరం చేయించుకుంటున్నావా?...." అన్నాడు మంచం మీద కూర్చుంటూ.

"లేదే..." అన్నాను ఆశ్చర్యపోతూ.

"ఓసారి నేలమీద చూడు...."

గదిలో నేలమీదంతా వెంట్రుకలు!!

"అవా?....నాకో సమస్య వచ్చిందిరా చెంచూ ... అది తెగక జుట్టు పీక్కున్నా" అన్నాను అయోమయంగా నేలమీది వెంట్రుకలను చూస్తూ. నాకు తెలీకుండా చాలా జుట్టు పీకేసుకున్నాను.

"తల బట్టతల కావడం సులభమే కానీ బట్టతల్ల తలకావడం చాల కష్టంరా బాబ్బు. ఇంకోసారిలా జుట్టు పీక్కోకు.... ఇంతకీ నీ సమస్య యేమిటి?"

"నాకు కె.జి. క్లాసులో సీటొస్తే మా ఆఫీసరు కొడుక్కి ప్రమోషనొస్తుంది...."

"చూడూ- నీ కున్న నేం బాగోలేదుగానీ ముందు కాఫీ ఇస్తావా? కాఫీ వేడివేడిగా తాగు...."


వాడికి కాఫీ తాగాలని అనిపించినప్పుడు నన్ను తాగమంటాడు.

స్టౌ అంటించి కాఫీ పెట్టుకుని ఇద్దరం త్రాగాం.

"ఇప్పుడు చెప్పు.... నీ సమస్య యేమిటో?"

నేను చెప్పాను.

"పెళ్ళి కార్డురిజిష్టరు చేయించడం, పిల్ల




వాడికి ఇంటర్వ్యూ పెట్టి సెలెక్టు చేయడం.... వట్టి బోగస్.... ఓ అయిదువేలు మొహాన కొట్టేస్తే గ్రేసిపాలికి సీటు రెడీగా ఉంటుంది...." అన్నాడు చంద్రరావు పక్కాపొడి నోట్లో వేసుకుంటూ....

"అయిదువేలు ఎవరిస్తారు?"

"ఇంకెవరు?.... మీ ఆఫీసరే...."

"బాగానే ఉంది – సీటు సంపాదించి పెట్టమని అన్నాడూ అంటే అందుకయ్యే ఖర్చులూ, కష్టనష్టాలూ నేనే భరించాలని అర్థం.... ఏదో వెయ్యి రూపాయలైతే ఆఫీసులో ఏ పర్సనల్ లోనో తీసుకుని కట్టొచ్చు.... కానీ అయిదువేలుఎక్కడి నుండి తేను?.... ఎక్కడి నుండి తేనురా చెంచూ.... ఎక్కడనుండి?...."

చంద్రరావు కళ్ళు మూసుకుని ధ్యాన ముద్రలోకి వెళ్ళిపోయాడు. వాడు అలా కళ్ళు మూసుకున్నాడంటే మార్గం దొరికినట్టే.

"పద...." అన్నాడు హఠాత్తుగా లేచి నిలబడి.

"ఎక్కడికి?"

"భోగారావని ఎడ్యుకేషన్ మినిష్టర్‌కి పి. యే.... అతనితో మినిష్టరుకి చెప్పించి మినిష్టరు చేత ఫిలిప్స్‌కి ఫోన్ చేయిద్దాం.. అంతే– డొనేషన్ కూడ కట్టే అవసరం లేకుండా మీ ఆఫీసరు కొడుక్కి స్కూల్లో సీటొస్తుంది...." అన్నాడు చంద్రరావు చిద్విలాసంగా నవ్వుతూ.

చెప్పొద్దూ.... ఆ సమయంలో చంద్రరావు నాకు విపరీతంగా ముద్దొచ్చేశాడు.

ఇద్దరం భోగారావు ఇంటికి బయలుదేరాం. దారిలో ఒక కిలో పుల్లారెడ్డి స్వీట్సు కొన్నాం.

"అందరూ అయిదారు వేలు ఖర్చుపెడ్తే వచ్చే సీటు నీకు కిలో స్వీటుతో వచ్చేస్తుంది.... చూశావా?...." అన్నాడు కాలరెత్తుతూ చంద్రరావు.

నాకుమళ్ళీ ముద్దొచ్చేశాడు చంద్రరావు.

"మూతి ముందుకు పెడ్తున్నావ్.... చూడబోతే నువ్వు మళ్ళీ ముద్దు పెట్టుకునే ఉద్దేశంతో ఉన్నట్టున్నావ్.... ఇది బజారు. బావుండదు" కోపంగా చూశాడు చంద్రరావు.

భోగారావు ఇల్లు వచ్చేసింది.

"ఆయన మంత్రిగారితో కలిసి హేర్ కటింగు సెలూన్ ఓపెనింగుంటే అక్కడికి వెళ్లారు...." అన్నది భోగారావు భార్య.

"ఎప్పుడొస్తారు?....." చంద్రరావు అడిగాడు.

"తొమ్మిదికి"

నేను టైం చూశాను. ఏడు గంటలైంది.

ఇద్దరం కాస్సేపు రోడ్లమీద పచార్లుచేసి కాస్సేపు హోటల్లో దూరి కబుర్లు చెప్పుకుని రెండు గంటలూ గడిపేశాం.

మేము జోగారావు ఇంటికి వెళ్ళేవరికి అతను ఇంట్లోనే ఉన్నాడు.

"ఏమిటోయ్ చంద్రరావ్.... ఎలా ఉన్నావ్? చాలా కాలానికి కనిపించావ్.... మీ వాళ్ళంతా కులాసాయేనా" అన్నాడు జోగారావు.

"హి హి హి.... అంతా కులాసాయే నండీ..."

"కూర్చోండి....ఏమిటీ సంగతి?- ఈ వేళప్పుడొచ్చారు?" అన్నాడు కూర్చుంటూ. మేము అతని ఎదురుగా ఉన్న సోఫాలో కూర్చున్నాము.

"మీతో చిన్న పనుండి వచ్చామండీ... ఇతను నా స్నేహితుడు బుచ్చిబాబు...." అన్నాడు చంద్రరావు నన్ను పరిచయం చేస్తూ.

నేను స్వీట్‌పాకెట్ అతని ముందున్న టీపాయ్‌మీద ఉంచి నమస్కారం పెట్టాను.

"నమస్తే.... నమస్తే.... హిహిహి.... ఏమిటో ఇవన్నీ తెచ్చేశారు. ఆయితే పని ఇతని కన్నమాట?...." అన్నాడు జోగారావు నన్ను చూస్తూ.

"అవునండీ...."

ఇంతలో లోపలినుండి మూడేళ్ళ కుర్రాడు వచ్చాడు.

చంద్రరావు నెమ్మదిగా నా చెవిలో "జోగారావుగారి అబ్బాయి" అన్నాడు. నాకు అర్థం అయింది.

గబుక్కున లేచి ఆ అబ్బాయిని ఎత్తుకుని "చిచ్చీ.... బాబూ... బాబూ.... నీ పేరెంతమ్మా...." అన్నాను ముద్దుగా.

"నానా.... ఈయనెవడు?.... ఎద్దులా ఉండి ఇలా ముద్దు ముద్దుగా మాట్లాడుతున్నాడు?" అన్నాడు ఆ అబ్బాయి.

నాకు ఒళ్లమండిపోయింది.... వాడిని నేలమీద కుదెయ్యాలని అనిపించింది.... కానీ అవసరం... ఏం చేస్తాం?

"హి.... హి....హా.... వాడు చాలా కుడుక్కైన వాడండీ" అన్నాను ఏమీ అనలేక.

# రేపు పళ్లుబుట్టతెండి



"అరేగాడీ ఏం తెచ్చావ్?" అన్నాడు వాడు నా గడ్డం పట్టి ముఖాన్ని తన వైపుకు త్రిప్పుకుంటును.

"స్వీట్సు తెచ్చా బాబూ.. తింటావా?" అన్నాను టీపాయ్ మీద స్వీట్సు వాడికి చూపిస్తూ.

వాడు చెంగున నా ఒళ్లోంచి కిందికి దూకి స్వీట్సు డబ్బా చేతిలోకి తీసుకుని "హా... ఒక్క డబ్బాయేనా?.... మా ఇంటికి వచ్చేవాళ్లు బోలెడు తెస్తారు. పళ్లు తేలేదా....." అన్నాడు.

"బాబూ.... నువ్వు లోపలికివెళ్లు...." అన్నాడు జోగారావు.

వాడు చెప్పులు కాళ్లకి తొడుక్కున్నాడు.

"ఎక్కడికి?...." చంద్రరావు ఆశ్చర్యంగా చూశాడు.

"పళ్లు తేవడానికి...."

"పరవాలేదు కూర్చో.... వాడి మాటలకేం... అంతగా ఇవ్వాలని అనుకుంటే రేపో ఎల్లుండో యాపిల్సు తెండి .... ఇవ్వడం అర్జంటు కాదుగా.... హి....హి.... హి..." అన్నాడు జోగరావు.

"ఎద్దుల్లా ఉన్నారు.... పళ్లు తేవాలని తెలీదా —" అని గొణుక్కుంటూ స్వీట్సు పాకెట్ విప్పదీయసాగాడు ఆ అబ్బాయి.

"ఒరేయ్ చంటీ.... నువ్వు లోపలికి వెళ్ళమ్మా...." అన్నాడు జోగరావు ఆ పిల్లవాడి తల నిమురుతూ.

"ఎద్దుల్లా ఉన్నారు.... పళ్లు తేలేదు.... ఎద్దులు.... ఎద్దులే...." గొణుక్కుంటూ లోపలికి వెళ్లాడు చంటిగాడు.

నా ప్రాణం తేలిక పడింది.

"మీరేం అనుకోకండి.... వాడంతే ఎప్పుడూ కేర్ చెయ్యడు.... పెద్ద విప్లవ వీరుడు అవుతాడు.... హా....హా....హా....

జోగరావు పళ్లమీద పిడికిలి బిగించి కొట్టాలనిపించింది నాకా క్షణంలో.

"సరేగానీ .... మీరొచ్చిన పని చెప్పండి...."

నేను వివరంగా చెప్పాను.

"....కాబట్టి మీరు మీ మంత్రిగారికి చెప్పి ఫిలిప్స్‌కి ఫోన్ చేయించి మా ఆవిడ వరు కొడుక్కి లోయర్ కె. జి. లో సీటిప్పించాలి...." అన్నాను చేతులు నలుపుకుంటూ.

"అబ్బే.... సెయింట్ ఫిలిప్స్ స్కూలా?.... లాభం లేదు. ఇది జరిగే పని కాదు..." అన్నాడు జోగారావు సోఫాలో వెనక్కు జారబడుతూ.

"ఏమండీ?...." అన్నాను నేను నీరు కారిపోతూ.

"ఆ ఫిలిప్స్ తమ్ముడు మా మినిస్టరుగారి చెల్లెల్ని లేవదీసుకెళ్లి పెళ్ళి చేసుకున్నాడు. ఆ రెండు కుటుంబాల మధ్య పచ్చగడ్డి వేస్తే భగ్గుమంటుంది...."

ఈ లేవదీసు కెళ్లే వాళ్లు ఇతరుల ఇబ్బందుల్ని ఆలోచించరు కదా!.... ఛీ....

"ఏంటయ్యోయ్.... పట్టింటో అలా ఉమ్మేలూ నేస్తున్నావ్...." అన్నాడు జోగరావు నా వంక కోపంగా చూస్తూ.

"అబ్బే.... పొరబాటైందండీ.... ఏదో ఆలోచిస్తూ.... మరి.... మరి నా సీటు...."

"నేనింకేం చేయలేనబ్బాయ్.. నువ్వేమీ అనుకోమాకు చంద్రరావు..." అంటూ సోఫాలోంచి లేచాడు మమ్మల్ని కూడా లేవమనే అర్థంతో.

తప్పదన్నట్టు ఇద్దరం లేచి నిలబడ్డాం.

'మన స్వీట్సు మనకిచ్చెయ్యమని అడుదాం....' అన్నాను ఉక్రోషంగా చంద్రరావు చెవిలో.

"ఛప్ నోర్ముయ్.... బావుండదు.. పద...." అని నా చెవిలోనే కసిరి నా రెక్క పట్టి బయటికి లాగుతూ "ఇంక ఉంటామండీ...." అన్నాడు జోగరావుతో.

"మంచిది బాబూ.... వెళ్లిరండి...."

లోపలి నుండి చంటిగాడు రివ్వున బయటికి వచ్చి "రేపు పళ్ళుబుట్ట తెండి... మర్చిపోకుండా...." అన్నాడు.

ఒకటి కాదు.... రెండు తెస్తాం.... గావుకేక పెట్టాను నేను.

చంద్రరావు రెక్క పట్టుకుని బయటి

లాక్కొచ్చేశాడు.

మర్నాడు ఆఫీసులో ఆఫీసరుగాడు పట్టుకున్నాడు. "సీటు సంగతి ఏం చేశా[వ్]?" అంటూ.

"ప్రయత్నిస్తున్నా.... హి హి ..." అన్నాను ఏడవలేక నవ్వుతూ.

"సాయంత్రం గదికి రా....." అంటూ చంచల్రావుకి ఫోన్ చేశాను,

సాయంత్రం అయ్యింది. నేను గది తలుపులు తెరిచే ఉంచాను. చంచల్రావు వస్తే తలుపు చెక్కలాడేలా కొడ్తాడు.

హాలో.... ఏమిటివోయ్ షేక్స్పియర్ మొహం వేలాడేశావ్?...." అన్నాడు చంచల్రావు గదిలోకి అడుగు పెడ్తూ.

"నాకు కె. జి. క్లాసులో సీటు దొరికే వరకూ మొహం అలా వేలాడేసే ఉంటుంది. నిన్న నువ్వేదో ఎడ్యుకేషన్ మినిస్టర్ పీయే అన్నావ్.... సీటొస్తుందన్నావ్ స్వీట్సు తీవరం చేశావు.... రాత్రి నా మానాన నన్ను వదిలేసి వెళ్లిపోయావ్.... నాకు మార్గం చూపించేదేమైనా ఉందా?.." అన్నాను వాడిని పట్టి కుదిపేస్తూ.

"నాకు తెలుసు నువ్విలా అడుగుతావని అందుకే మరో ప్లాన్ సిద్ధం చేసుకుని వచ్చాను...."

"ఏమిటి.... ఏమిటి.... ఏమిటి.... ఏమిటి????" కుతూహలం పట్టలేక పోయాను.

"ఈవేళ మా ఆఫీసులో ఇంక్వైరీ చేయగా తెలిసింది. నాతో పని చేసే ఒకతనికి మన చీఫ్ మినిస్టర్ పి.ఏ. చాలా క్లోజ్ ఫ్రెండట.... అతని చేత మనకు హెల్ప్ చేయమని చీఫ్ మినిస్టర్ పి.ఏ. కి ఉత్తరం వ్రాయించుకున్నాను...."

వెంటుగాడు మళ్లీ ముద్దొచ్చేశాడు.

"అప్పుడే వద్దులే.... సీటు దొరికాక అలా చేద్దాం...." అన్నాడు చంచల్రావు.

ఇద్దరం స్ప్రింగ్ కాఫీ త్రాగాం.

"పద.... ముందు పుల్లారెడ్డి స్వీట్సు షాపుకి వెళ్దాం...."

నాకు చిర్రెత్తుకొచ్చింది.

"మళ్లీ స్వీట్సా...."

"నిన్నయితే ఒక కిలోనే.... ఈవేళ చీఫ్ మినిస్టర్ పి. ఏ. కాబట్టి రెండు కిలోలు!...." అన్నాడు చంచల్రావు.

నోటికి మాట్లాటలేదు. సీటొస్తే అంతే చాలు.

స్వీట్సు కొనుక్కుని చీఫ్ మినిస్టరు పి.ఏ. అయిన వరంధమ్ ఇంటికి వెళ్లాం.

"ఆయన చీఫ్ మినిస్టరుగారితో బాటు కిళ్లీ షాపు ఓపెనింగు కెళ్లారు...." అప్పుడే వరంధమ్ భార్య— "ఓ రెండు గంటల తరువాత వస్తాడు...."

పాపం మన నాయకులకి దేశ సేవ చేద్దామని ఉంటుంది గానీ వాటినీ వీటినీ ఓపెనింగు చేయడానికే ఎక్కడలేని సమయం చాలదు... వాళ్లు మాత్రం ఏం చేస్తారు?

ఓ రెండు గంటల పాటు రోడ్లు కొలిచి వరంధామ్ ఇంటికి వెళ్లాం.

"అబ్బే.... సెయింట్ ఇన్స్ స్కూలా?.... అక్కడ రికమెండేషన్లేవీ పంజెయ్యవు... గవర్నమెంటు గ్రాంటు లేనీ అన్నూలుకి మేం ఇవ్వడం లేదుకదా. ఆ ప్రిన్స్‌పాల్ మహా కర్కోటకుడు.... ఎవరి మాటా వినడు.... ఓ అయిదు వేలు వాడి మొహాన పడేయండి...." అన్నాడు వరంధామ్ నేనిచ్చిన స్వీటు పాకెట్సుని ప్రేమగా నిమురుతూ—

"ఇంక వీటికి స్వీట్సెందుకూ దండగ తీసేస్కుంటాను...." అని చంచల్రావు చెవిలో గొణిగి స్వీటు పాకెట్స్ అందుకోడానికి చేయిచాపాను.

"అబ్బే.... మరేంలేదు— మీతో కరచాలనం చేసి పోదామనీ...." అన్నాడు చంచల్రావు వరంధామ్‌తో.

వరంధమ్ నా చెయ్యి పట్టుకుని స్వీట్సు దొరికిన హుషారులో గట్టిగా ఊపేస్తూ షేక్ హాండ్ ఇచ్చాడు.

ఇద్దరం ఇంటి దారి పట్టాం.

"ఈ వేళ ఈ సమస్యకు పరిష్కారం దొరికితేగానీ ఇంటికి వెళ్లేది లేదు.... పద.. హోటల్లో భోజనం చేస్తూ మాట్లాడదాం" అంటూ ఎదురుగా కనిపించిన గీమత్ హోటల్లోకి వెళ్లాం.



ప్లేటు భోజనానికి చెరి నాలుగు రూపాయలు తీసుకుని తినడానికి అన్నంతో బాటు గుర్రానికి పెట్టేగుగ్గిళ్లు పెట్టారు.

ఇద్దరం తినడం ప్రారంభించాము.

హఠాత్తుగా నా మెదడులో మెరుపు మెరిసింది.. చెప్పమని కేకేశాను సంతోషంతో చంచల్రావు అన్నం ముద్ద నోట్లో పెట్టుకోబోయి ముక్కు మీద పెట్టుకున్నాడు.... హాతో భోజనం చేస్తున్న వాళ్లలో ముగ్గురు నలుగురు పొలబారారు. ఎవరికో భోజనం ప్లేట్లు తీసుకెళ్తున్న సర్వరు ధామ్మ క్రిందపడి పోయాడు.

"నువ్విలా పది మందిలో ఎక్సైట్ అవ్వడం మానుకో.... ఇంతకీ ఏమిటి సంగతి?...." అన్నాడు రుమాలుతో మొహం మీద ఎంగిలిని తుడుచుకుంటూ చంచల్రావు.

"నీకు బొంబాయిలోని మెహబూబ్ పాషా తెలుసు కదూ?"

"అవును.... ఒక్కప్పుడు మేమిద్దరం కలిసి చదువుకున్నాం"

"అతను ప్రస్తుతం సినిమాల్లో అమితాబ్ బచ్చన్ కి డూప్‌గా వేస్తున్నాడు కదూ?"

"అయితే?...."

"ఓరి మట్టిబుర్ర.... ఇంకా అర్థం కాలేదా? ....మనం బొంబాయివెళ్ళి మెహబూబ్ పాషాద్వారా అమితాబ్ బచ్చన్‌ని పరిచయం చేసుకుందాం.... అమితాబ్ మన ప్రైంమినిస్టరుగారి కుటుంబానికి ఆప్తుడు కదా.... అతని ద్వారా ప్రైమ్‌మినిస్టర్‌కి ఫలిప్పగాడికి ఓఫోను కొట్టిస్తే.... నా సామిరంగ.... ...."

"హి.... హి.... హి......" గుర్రం సకిలింపు......

హోటల్లోకి గుర్రం ఎక్కడనుంచి వచ్చేసిందో అని నేను గాభరాగాచుట్టూ చూశాను.

"హి.... హి.... హి...."

శబ్దం నా ప్రక్కనుండే వచ్చింది.... చంచల్రావు నవ్వుతున్నాడు,- గుర్రంలా సకిలిస్తూ.

వెధవ.... గుగ్గిళ్లు ఎక్కువ తినేశాడు- అదీ సంగతి. గుగ్గిళ్ళ ప్లేటు దూరంగా లాగేసి "ఇక వీట్ని తినకు...." అని

కోప్పడ్డాను.

"హబ్బ.... భలే జోకేశావురా...." అన్నాడు నకిలింపు ఆపి.

"ఏం?...... నా ఐడియా నచ్చలేదా?...."

"అదేం జరిగేపని కాదు గానీ.... లాస్ట్ రిసార్టుగా ఒక ప్లాను దాచి ఉంచాను.... అది అంత మంచి పని కాదు. కానీ.... ఇక తప్పదనిపిస్తుంది...."

"అదేమిటో త్వరగా చెప్పు...... చెప్పు.... చెప్పు...."

"ఫిలిప్స్ గాడి గురించి ఎంక్వైర్ చేశాను.... వాడికి ఆడాళ్ల పిచ్చి చాలా వుంది.... ఒక కాల్‌గర్ల్‌ని ఒకదాన్ని వాడి దగ్గరికి పంపుతే చాలు.... నీకు కె.జి క్లాసు సీటు దొరికినట్టే.... నేను ఆనందం పట్టలేక పోయాను.

"హుర్రే...."

ఇందాక పొంచబడిన వాళ్లు మళ్లీ ఉప్మం గొంతు పొరల్లో ఇరుక్కుని పొరబడ్డారు. చంద్రరావు ముక్కుమీద ఉప్మం ముద్ద పెట్టేసుకున్నాడు. ఇందాక ప్లేటు క్రింద పడేసిన సర్వరు మళ్లీ లోపలికెళ్లి భోజనం ప్లేట్లు తెస్తూ మళ్ళీ దాన్ని అని పడిపోయాడు.

మర్నాడు ఆఫీసుకు సెలవు పడేసి ఫిలిప్స్‌ని కలిసి బేరం పెట్టాను.

"అమ్మయా?.... హి హి హి .... ఇప్పుడెందుకు.... అప్పె.... అమ్మాయి .... నేను.... అహహా.... ఏమిటో.... అమ్మాయ్...." ఫిలిప్స్ మొహంలో తిరుగుడు ప్రారంభించాడు.

"ఎందుకంటావేమిటి సార్?.... ఈ వయస్సులో కాకపోతే ముసలితనంలో చచ్చేటప్పుడా మూడో వయసులోనా?...." అన్నాను నేను —ఓరి మునలిపీనుగా అమ్మాయిల జోలి నీకెందుకురా అని మనసులో అనుకుంటూ.

"మా ఆవిడ ఊళ్లోనే ఉందే?...." బట్టతలమీద గోక్కున్నాడు.

"నా గది తాళంతీసి పెట్టా.... మని మీద ప్రక్క ఊరికెళ్లానని చెప్పండి— రాత్రంతా తాగుడులో ఉంటాను.... నేను నా ఫ్రెండు గదిలో పడుకుంటాను...."

గది తలుపులు మూసుకున్నాయి. నేను చంద్రరావు యింటికి బయల్దేరాను.

వారం గడిచిపోయింది.

ఆ రోజే ఆఫీసరు వాళ్ళమ్మాయిని




సెయింట్ థన్స్ స్కూలుకి తీసుకెళ్లే రోజు. ఉదయం ఎనిమిదిన్నరకు స్నానం చేస్తూ "ఈ పాటికి ఆయన స్కూలుకి వాళ్లమ్మాయిని తీసుకెళ్లి ఉంటాడు.... సీటు వచ్చే ఉంటుంది...." అని అనుకున్నాను.

పదిన్నరకు ఆఫీసులో అడుగు పెడుతూనే హడావిడిగా ఆఫీసరు గదిలోకి అడుగు పెట్టాను.

"ఏమైంది సార్?...." అన్నాను ఉత్సాహంగా

ఆఫీసరు మొహం కందగడ్డలా ఉంది

"నువ్వు చూస్తే సీటు వచ్చేసినట్లే మాట్లాడావు.... కానీ ఆ ఫిలిప్స్‌గాడు నన్ను చూస్తేనే మండిపడ్డాడు. ఎవరు చెప్పారు మీ అమ్మాయికి సీటిస్తానని అని అన్నాడు.... నువ్వు ఆ స్కూలు ఆవరణలో కాలుపెడితే కాళ్లు విరగ్గొట్టిస్తానని అన్నాడు...."

నాకు మా ఆఫీసరు ఏమంటున్నారో అర్థం కాలేదు. "అది కాదు సార్.... ఆ ఫిలిప్స్...."

"ఏది కాదు.... మధ్యలో నన్ను ఫూల్ చేశావు.... సీటిస్తాడో లేదో సరిగ్గా కనుక్కోకుండా నన్ను పంపించావు.... వర్లే .... నువ్వెళ్లి నీ పని చూస్కో...." అన్నాడు కోపంతో కందిపోయిన ముఖాన్ని పైళ్ళమధ్య దూర్చేస్తూ.

నాకు అంతా అయోమయం అయిపోయింది. ఫిలిప్స్‌గాడు మోసం చేశాడా?

సాయంత్రం చంద్రరావును కలిసి సంగతంతా చెప్పాను.

"పద.... అలా హోటలుకు వెళ్లి కాఫీ తాగుతూ మాట్లాడదాం...." అన్నాడు.

ఇద్దరం హోటలుకు వెళ్లాం.

"పోనీ బొంబాయి వెళ్లి మహబూబ్ పాషాని కలిసి అతనిద్వారా అమితాబ్ బచ్చన్‌ని కలిసి.... అతనిద్వారా...."

"అబ్బబ్బ.... అదంతా అయ్యేపని కాదురా...." విసుక్కున్నాడు చంద్రరావు.

ఫిలిప్స్ అలా ఎందుకు ప్రవర్తించాడో అర్థంకాక కాస్సేపు హోటల్లో తలలు బద్దలుకొట్టుకుని బయటపడ్డాం ఇద్దరు.

నాలుగు అడుగులు వేసిన తరువాత "అదిగదిగో.... అటుచూడు...." అంటూ నా వీపుమీద ఒక్క చరుపు చరిచాడు చంద్రరావు. నేను అటు చూశాను.

డాక్టర్ రావు, సెక్సు స్పెషలిస్టు క్లినిక్ నుండి పంచెకట్టుతో బయటికి వచ్చిన ఫిలిప్స్ ఒకసారి నన్ను యెర్రగా చూసి వెళ్లిపోయాడు.

అయితే ఇది నేను పంపిన పాపిష్టి పైపు అమ్మాయి పనే నన్నమాట.

"ఫిలిప్స్ యెందుకలా చేశాడో అర్థం అయింది కదా?" అన్నాడు చంద్రరావు.

"మరి కే.జీ క్లాసు సీటు సంగతి ఏం చేద్దాం?...."

"ఆ సంగతి మర్చిపో...."

బుద్ధిగా తల వూపాను నేను. నా ప్రమోషను సంగతి గురించి మీకు విడిగా చెప్పనవసరం లేదుగా........ ★

